# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి సంపుటి: 09 సంచిక :109 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: శనివారం 22-06-2024 పేజీలు:4 వెల: 2.00


## హర్యానాలో రాజకీయ ఎత్తుగడలు

హర్యానా, హర్యానాలో రాజకీయంగా పెను ప్రకంపనలు సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ యోచిస్తోంది. ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ హర్యానా గవర్నర్ బండారుదుత్త త్రేయకు కాంగ్రెస్ ప్రతినిధి బృందం గురువారం మెమోరాండం సమర్పించింది. ఈ ప్రతినిధి బృందంలో ప్రతిపక్ష నేత భూపేంద్ర హుడా, కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాన్‌తో పాటు ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇందులో బీబీ బాత్రా, అఫ్తాబ్ అహ్మద్, గీతా భుక్కల్ ఉన్నారు.గవర్నర్‌ను కలిసిన అనంతరం రాజ్‌భవన్ నుంచి కాంగ్రెస్ బృందంతో బయలుదేరిన భూపేంద్ర హుడా.. బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలు నిర్వహించాలని హుడా గవర్నర్‌ను డిమాండ్ చేశారు. సమావేశం అనంతరం కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్ భాన్‌తో కలిసి హుడా విలేకరుల సమావేశం నిర్వహించనున్నారు. మరికొద్ది సేపట్లో ప్రెస్ కాన్ఫరెన్స్ ప్రారంభిస్తారని, అందులో గవర్నర్‌తో ఏం చర్చించారో హుడా చెప్పనున్నారు. గతంలో కాంగ్రెస్ బలపరీక్ష డిమాండ్ చేయగా.. ఇప్పుడు తన వ్యూహాన్ని మార్చుకోవడం గమనార్హం.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి..



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ మాజీ ఎస్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఉదయం పోచారం ఇంటికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. ఆయనను కాంగ్రెస్‌లో చేరాలని ఆహ్వానించారు. రేవంత్ ఆహ్వానం మేరకు పోచారం, ఆయన కుమారుడు భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి, భాస్కర్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పారు రేవంత్ రెడ్డి.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇవాళ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పోచారం సూచనలకు తప్పకుండా ప్రాధాన్యత ఇస్తాం. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. రైతుల సంక్షేమానికి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎన్నో సేవ లందించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి భవిష్యత్‌లో సముచిత స్థానం కల్పిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.అనంతరం పోచారం మాట్లాడుతూ.. రైతు బిడ్డను కాబట్టి.. వ్యవసాయంతో ఉన్నటువంటి అనుబంధం తెలుసు కాబట్టి వారు తీసుకుంటున్న నిర్ణయాలకు అండగా ఉండాలని, రైతులు బాగుపడలని, వారి కష్టాలు తీరాలని ఉద్దేశించి రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. కొన్ని సమస్యలు వస్తాయి.. వాటిని అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నారు. వారి కేబినెట్‌ను అభినందిస్తున్నాను. నా జీవితంలో రాజకీయంగా ఆశించేది లేదు. రైతులతో పాటు వ్యవసాయం బాగుండాలి. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రగతిలో చేదోడు వాదోడుగా ఉండాలని నిర్ణయించుకున్నాను అని పోచారం.టీఆర్ఎస్ కంటే ముందు టీడీపీలో ఉన్నాను. ఆనాడు ఉన్న పరిస్థితులను బట్టి టీఆర్ఎస్‌లో చేరాను. కాంగ్రెస్ పార్టీతోనే నా రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. మళ్లీ చివరగా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. రేవంత్ కార్యక్రమాలు నచ్చి వారి నాయకత్వాన్ని బలపరచాలని కాంగ్రెస పార్టీలో చేరాను. రైతుల సంక్షేమాన్ని మాత్రమే నేను కోరుకుంటున్నాను. రేవంత్‌ను భగవంతుడు ఆశీర్వ దించాలని ప్రార్థిస్తున్నని పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.

## సింగరేణికే బొగ్గు గనులు కేటాయించండి...

హైదరాబాద్,సింగరేణికి భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ ప్రకారం సింగరేణి కి బొగ్గు బ్లాకులు కేటాయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వినతిపత్రం అందజేశారు. నేడు 10వ బొగ్గు వేలం ప్రక్రియను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్ లో లాంచనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న భట్టి మాట్లాడుతూ, సింగరేణి బొగ్గు గనుల వేలం నిలిపివేయాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ నుంచి కాకుండా మొట్టమొదటి సారి కమర్షియల్ బొగ్గు గనుల వేలం ప్రక్రియ హైదరాబాద్ లో నిర్వహిస్తున్నారని అన్న భట్టి . కిషన్ రెడ్డికి తెలంగాణ పరిస్థితులు బాగా తెలుసన్నారు. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రానికి ఆయువు పట్టు, కొంగుబంగారం అన్నారు.సింగరేణి బొగ్గు వల్లే మన రాష్ట్రంలో థర్మల్ ప్లాంట్స్ నడుస్తున్నాయన్నారు. 130 ఏళ్ల అనుభవం ఉన్న సింగరేణి సంస్థకు కొత్త బ్లాక్ లు కేటాయించాల్సిన అవసరం ఉందని తెలిపారు. త్రైపాక్షిక ఒప్పందాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. 1400 వందల మిలియన్ టన్నులు బొగ్గును తియ్యడానికి అవకాశం ఇంకా ఉందని తెలిపారు. 2015లో కొత్త చట్టం వల్ల సింగరేణి తనకు ఉన్న అర్హతలను కోల్పోయిందని తెలిపారు. సత్తుపల్లి, కోయగూడ, మరో రెండు బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని కేంద్రం వద్ద ప్రతిపాదన ఉందన్నారు. సింగరేణి ప్రభుత్వ సంస్థకు కేంద్రం సింగరేణికి సహకారం ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గతంలో ప్రైవేట్ సంస్థల చేతుల్లోకి కోల్ బ్లాక్ కు వెళ్లాయన్నారు. రిజర్వేషన్లు పక్కన పెట్టి ప్రైవేటీకరణ దిశగా వేలం పాట నడవడం వల్ల సింగరేణికి నష్టం వాటిల్లిందన్నారు. ఇదే విధంగా కొనసాగితే 2039 నాటికి సింగరేణి




మూతపడే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.. ..రిజర్వేషన్ కోటా లో బొగ్గు బ్లాక్ లు కేటాయించే అంశంలో కిషన్ రెడ్డి చొరవ చూపాలని అన్నారు. అలాగే కిషన్ రెడ్డి అవకాశం ఇస్తే అఖిల పక్షంగా వచ్చి ప్రధానిని కలుస్తామని తెలిపారు. సింగరేణి సంస్థకు కొత్త గనులు కేటాయించాల్సిన అవసరం ఉదన్నారు. సింగరేణి సంస్థ బతకాలి అంటే కొత్త గనులు కేటాయించడం ఎంతో అవసరముందుని తెలిపారు. సత్తుపల్లి, కొయగూడ బ్లాక్ ల పాత లీజు రద్దు చేసి..వాటిని సింగరేణికి కేటాయించాలి కోరుతున్నామన్నారు. సింగరేణి భవిషత్ కోసం మరో 0.5 పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సింగరేణి సంస్థను కాపాడేందుకు చట్టంలో మార్పులు చేయాలని భట్టి డిమాండ్ చేశారు.

## ఈడీ,ఐటీ దాడులతో వేధింపులు..



హైదరాబాద్,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను ఈడీ, ఐటీ దాడులతో వేధిస్తున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. గురువారం పటాన్?చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇంట్లో ఈడీ సోదాలు జరిగిన నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇంటికి హరీశ్ వచ్చారు. ఈడీ అధికారుల సోదాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన తోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ వచ్చారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇంట్లో ఎలాంటి అవినీతి ఆస్తులు దొరకలేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను భయపెట్టి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బిహార్, గుజరాత్?లలో నీట్ ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. ప్రశ్నాపత్రాలు లీకవుతున్నా అధికారులు ఎందుకు వారిపై దాడులు చేయటం లేదని ప్రశ్నించారు.

నీట్ పరీక్షాపత్రాన్ని అమ్ముకున్న కేంద్రం

తెలంగాణ రాష్ట్రంలో లక్ష కుటుంబాలు నీట్ పరీక్ష రాశాయి. వారి భవిష్యత్తు అయోమయంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒత్తిడికి గురి చేస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్ల చుట్టూ తిరుగుతూ అధికార పార్టీ బెదిరింపు ధోరణికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంట్లో చిన్న పిల్లలు ఏడుస్తున్నా, కర్కశంగా ఎమ్మెల్యే ఇంట్లో ఈడీ దాడులు చేయటం దారుణమన్నారు. తమకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని, ధర్మం గెలుస్తుందని హరీశ్ రావు తెలిపారు.

## స్పీకర్ గా అయ్యన్న పాత్రుడు నామినేషన్..

అమరావతి,శాసనసభ స్పీకర్‌గా చింతకాయల అయ్యన్నపాత్రుడు నామినేషన్ దాఖలు చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరుపున ఆయన నామినేషన్ పత్రాలను అసెంబ్లీ కార్యదర్శికి అందజేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో డీప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రులు లోకేష్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఇక రేపు అసెంబ్లీలో స్పీకర్ ను ఎమ్మెల్యేలు ఎన్నుకోనున్నారు.

సీనియర్ నేతగా..

టీడీపీ సీనియర్ నేతగా మంత్రివర్గంలో చోటు దక్కని చింతకాయల అయ్యన్నపాత్రుడికి కీలక పదవి ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈక్రమంలో ఆయన్ను ఏపీ స్పీకర్‌గా నియమించేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారు. అలాగే ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన జనసేనకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



మండలి బుద్ధప్రసాద్, బొలిశెట్టి శ్రీనివాస్, లోకం మాధవి పేర్ల చంద్రబాబు పరిశీలిస్తున్నారు. ఈ ముగ్గురిలో ఒకరిని డిప్యూటీ స్పీకర్ పదవి వరించే అవకాశం ఉంది. చీప్‌విఫ్‌గా దూళిపాళ్ల నరేంద్ర పేరు పరిశీలనలో ఉంది.

## ప్రపంచ వ్యాప్తంగా యోగా డే ఉత్సవాలు

శ్రీనగర్,జూన్21: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకున్నారు. పదో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. శ్రీనగర్‌లోని డాల్ సరస్సు నద ఒడ్డున యోగా దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. షేర్-ఏ-కశ్మీర్ సమావేశ కేంద్రం వద్ద ప్రధాని మోడీ యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2015లో తొలిసారి యోగా గురించి ప్రస్తావించాక మార్పు మొదలైందని, యోగా నేర్పేందుకు వందల సంఖ్యలో సంస్థలు వెలిశాయని, యోగాతో శారీరకంగా, మానసికంగా మార్పులు వస్తాయని, యోగా నేర్పే మహిళలకు పద్మ శ్రీ అవార్డు కూడా దక్కిందని మోడీ ప్రశంసించారు. భారత దేశంలో అనేక వర్సిటీలు యోగా కోర్సులు ప్రారంభించాయని, యోగా, ధ్యానంతో ఏకాగ్రత పెరుగుతోందని, యోగా ఇవాళ కోట్ల మందికి దైనందిన కార్యక్రమంగా మారిందని కొనియాడారు. యోగా ప్రాముఖ్యతను అనేక దేశాల నేతలు తనని అడిగారని, యోగా ప్రాముఖ్యత రోజు రోజుకు పెరుగుతోందన్నారు. దాల్ సరస్సు ఒడ్డున మోదీ 7000 మందితో యోగా చేయవలసి ఉండగా వర్షం కారణంగా కార్యక్రమానికి అంతరాయం కలిగింది. కార్యక్రమాన్ని ఇండోర్ స్టేడియంకు మార్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని కోరారు. యోగాను ప్రపంచ మంచికి శక్తివంతమైన ఏజెంట్‌గా చూస్తోందని మోదీ తెలిపారు. యోగా మనకు జీవించడంలో సహాయపడుతుందని అన్నారు. ఇది మనలోని లోతైన భావాలతో కలుపుతుందని, మన చుట్టూ ఉన్నవారి సంక్షేమాన్ని గ్రహించడంలో యోగా సహాయపడుతుందన్నారు. నేటి ప్రపంచంలో యోగా అనేది ఒక విజ్ఞాన శాస్త్రమని, మనిషి మనసుపై దృష్టి పెట్టడమే దీనికి పరిష్కార మర్గామని మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద సంస్థలు,విశ్వవిద్యాలయాలు యోగాపై పరిశోధనలను ప్రచురిస్తున్నాయి. యోగా ఇప్పుడు పరిమితం కాదు. ప్రపంచం కొత్త యోగా ఆర్థిక వ్యవస్థను చూస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు యోగాను నేర్చుకోవడానికి భారతదేశానికి వస్తున్నారని మోదీ వెల్లడించారు. ఇది యోగా టూరిజాన్ని పెంచుతోందని మోదీ తెలిపారు. ప్రస్తుతం 100కి పైగా సంస్థలు ఆయుష్ మంత్రిత్వ శాఖ యోగా బోర్డు ద్వారా ధృవీకరించ బడినందుకు సంతోషిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో క్రమంగా యోగా చేసే వారి సంఖ్య పెరుగు తోందన్నారు. యోగ ద్వారా మనం పొందుతున్న శక్తిని అనుభూతి చెందగలమని ప్రధాని అభిప్రాయం వ్యక్తం చేశారు. యోగా దినోత్సవం సందర్భంగా దేశంలోని ప్రజలకు, ప్రపంచంలోని ప్రతి మూలలో యోగా చేస్తున్న వారికి ప్రధాని శుభాకాంక్షలు తెలియజేశారు. పదేళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా యోగా దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. విదేశాల్లో యోగా చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందని, జర్మనీలో ఇవాళ కోటిన్నర మంది నిత్యం యోగా చేస్తున్నారని, ప్రపంచ యోగా



గురువుగా భారత్ మారిందన్నారు. అంతర్జాతీయ యోగా గురించి 2014లో ఐరాసలో ప్రస్తావించినప్పుడు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 177 దేశాలు సమర్థించాయని గుర్తుచేశారు. అప్పటినుంచి యోగా దినోత్సవం రికార్డు సృష్టిస్తుందని అన్నారు.ఇకపోతే భారత సరిహద్దుల్లో మంచుతో ఉన్న ఎత్తైన శిఖరాల మధ్య ఆర్మీ సైనికులు యోగా డే సందర్భంగా యోగా సాధన చేశారు. అంతేకాదు మంచు మధ్య యోగా చేస్తూ సూర్య నమస్కారాలతో ఫిట్‌గా ఉండాలనే సందేశాన్ని ప్రజలకు అందించారు. దీంతోపాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో యోగా శిబిరాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని యోగా మెళకువలు నేర్చుకున్నారు.రోవైపు తూర్పు లడఖ్‌లో కూడా ఆర్మీ సైనికులు యోగా ఆసనాలు వేశారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగా చేస్తూ కనిపించారు. ఈ దృశ్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేయగా ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. దేశంలోని అనేక చారిత్రక కేంద్రాల్లో మంత్రులు, పిల్లలు, మహిళలు సహా అనేక మంది పాల్గొని యోగా చేస్తున్నారు. యోగా ద్వారా శారీరక అవయవాలతో పాటు మనస్సు, మెదడు, ఆత్మకు సమతుల్యత చేకూరుతుందని యోగా నిపుణులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల శారీరక, మానసిక సమస్యల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని వెల్లడించారు. యోగాతో క్రమశిక్షణ, ఏకాగ్రత లభిస్తాయని నిపుణులు వివరించారు. మంచి ఆరోగ్యానికి... యోగా బాటలు వేస్తుందని అన్నారు. యోగాతో శాంతివస్తుందని మహర్షులు, ఆచార్యులు చెప్పారన్నారు. యోగాతో ప్రపంచానికి శాంతి లభిస్తుందన్నారు. యోగా మనల్ని బలవంతులుగా చేస్తుందన్నారు. ఆరోగ్యం, శాంతి, సంతోషానికి సూచిక యోగా అని అన్నారు. కొన్నేళ్ల క్రితం అయితే ఆధ్యాత్మిక కేంద్రాల్లోనే యోగా కనిపించేదని, కానీ ప్రస్తుతం ప్రపంచం నలుమూలలా విస్తరించిందన్నారు.

## కొత్త క్రిమినల్ చట్టాలను అమలు చేయకండి..



న్యూఢిల్లీ,నూతనంగా రూపొందించిన మూడు నేర చట్టాల అమలను వాయిదా వేయాలని కోరుతూ ప్రధాని మోదీకి బెంగాల్ సీఎం మమతా బెనర్జీ లేఖ రాశారు. వాస్తవానికి జూలై ఒకటో తేదీ నుంచి కొత్త చట్టాలు అమలులోకి రానున్నాయి. అయితే వాటి అమలను వాయిదా వేయాలని కోరుతూ దీదీ లేఖ రాశారు.

కొత్త నేర చట్టాలను వాయిదా వేయడం వలన.. పార్లమెంట్‌లో ఆ చట్టాలను సమీక్షించే అవకాశం ఉంటుందని ఆమె తన లేఖలో అభిప్రాయ పడ్డారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య చట్టాలను కేంద్ర ప్రభుత్వ ఇటీవల ప్రవేశపెట్టిన విషయం తెలుస్తుంది. అయితే బ్రిటీష్ కాలం నాటి భారతీయ శిక్షా స్మృతి(ఐపీసీ), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్, 1872 నాటిఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ చట్టాల స్థానంలో కొత్త చట్టాలను తీసుకువెళ్లారు. దేశ పౌరులకు వేగవంతంగా న్యాయం అందించాలన్న ఉద్దేశంతో ఆ కొత్త చట్టాలను రూపొందించారు. న్యాయ వ్యవస్థను, కోర్టు మేనేజ్‌మెంట్ వ్యవస్థను బలోపేతం కోసం కొత్త చట్టాలను తయారు చేశారు.

## ప్రపంచానికి ఇచ్చిన విలువైన కానుక యోగా

సిరిసిల్ల, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలందరి సంపూర్ణమైన ఆరోగ్యం కోసం భారత దేశ ప్రాచీన వారసత్వం ఇచ్చిన విలువైన కానుక యోగా అని, యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం, ప్రశాంత జీవనంతో ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ ఘాట్ వద్ద ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ%¾% శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టు సాధించవచ్చని అన్నారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధి నిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోక పోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని అధికారులు, సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలందించగలరని అన్నారు.భారతీయ తత్వం ప్రతిపాదిస్తున్న సార్వత్రిక విలువల్లాగే యోగా కూడా విశ్వవ్యాప్త భావనను, ప్రాపంచిక ధృక్పథాన్ని బోధిస్తుందన్నారు. అన్ని దేశాల్లోని ప్రజలు యోగాలోని శక్తిని, ప్రాముఖ్యతను రోగ నిరోధక సామర్థ్యాన్ని గుర్తించి యోగా ను వినియోగంలోకి తీసుకొచ్చాయనీ అన్నారు. మిగతా ఎక్సర్‌సైజ్ ల్లా గా కాకుండా, ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఖర్చు లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం యోగ అనీ తెలిపారు.



యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు.అధికారులు, సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట, గంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చన్నారు. ఒత్తిడి, ఆదుర్దా వంటివి లేకుండా ప్రశాంత జీవనం సొంతం అవుతుందన్నారు. యోగ శిక్షకులతో కలసి ఎస్పీ, అధికారులు, సిబ్బంది యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రాచారి, సిఐ లు సదన్ కుమార్, అనిల్ కుమార్, మధుకర్, ప్రవీణ్ కుమార్, శ్రీలత, ఆర్ఐ లు యాదగిరి, మధుకర్, రమేష్ , యోగ గురువు శ్రీనివాస్, ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజినెస్ ప్రమోషన్ కాల్స్‌కు ఇక చెక్

న్యూఢిల్లీ,బిజినెస్ ప్రమోషన్స్‌లో భాగంగా వినియోగదారులను వేధించే కాల్స్‌కు ఇక చెక్ పడనుంది. ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టం వచ్చినట్లుగా ఇక కాల్స్ చేయకుండా కట్టడి చేసేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. బిజినెస్ ప్రమోషనల్ కాల్స్, మెసేజ్‌లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పొద్దున్నే నిద్రలేచిన దగ్గరి నుంచి పదుల సంఖ్యలో క్రెడిడ్ కార్డ్ కావాలా, లోన్ కావాలా? మా యాప్ వాడండి, మా కంపెనీ హెయిర్ ఆయిల్ వాడండి, ఫ్లాట్ కొనండి అంటూ బిజినెస్ కాల్స్ వస్తాయి. అస్తమానం విసిగించే అనవసరపు బిజినెస్ ప్రమోషనల్ కాల్స్ వల్ల ప్రజలు ఇబ్బందుల పడుగుతన్నారని ప్రభుత్వం గమనించింది. వాటికి చెక్ పెట్టేందుకు ముసాయిదా మార్గదర్శకాలను రూపొందించడానికి ప్రజల అభిప్రాయాలను సేకరించాలని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ కోరింది. జులై 21లోపు తమ అభిప్రాయాలను తెలియజేయాలని ప్రజలను విజ్ఞప్తి చేసింది. ప్రజాభిప్రాయం తర్వాత ముసాయిదా మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేయనుంది. టెలికాం సంస్థలు, రెగ్యుటరేటర్లతో సంప్రదింపులు జరిపి ప్రభుత్వం ఈ మార్గదర్శకాలు రూపొందించనుంది. యూజర్ పర్మిషన్ లేకుండా వచ్చే కాల్స్, అన్ వాంటెడ్ వ్యాపార ప్రమోషన్స్ కిందకు వస్తాయి. రిజిస్టర్ చేయని నంబర్, ఎస్ఎంఎస్ హెడర్‌లను ఉపయోగించడం, యూజర్ కాల్ కట్ చేసిన మళ్లీ కాల్ చేయడం వంటి వాటిని బ్యాన్ చేస్తాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం స్పామ్ కాల్స్, ప్రమోషనల్ కాల్స్‌తో విసిగిపోయిన వారికి గుడ్‌న్యూస్ కానుంది.

# ప్రజల్లోకి వెళ్లి వారికి అండగా పోరాటం చేద్దాం

అమరావతి, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటమిపాలైన వైసీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు, ముఖ్య నేతలతో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ భేటీ అయ్యారు. 2029లో మళ్లీ వైసీపీనే వస్తుందంటూ వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు. 2029 వచ్చే నాటికి చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తారని అన్నారు. ప్రజలు ఇవన్నీ గుర్తు పెట్టుకుని వైసీపీని ఆశీర్వదిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అప్పుడు చంద్రబాబుకు కేవలం సింగిల్ డిజిట్ మాత్రమే వస్తుందని.. జరగబోయేది ఇదేనని అన్నారు. మనం విశ్వసనీయతతో రాజకీయాలు చేశాం. ప్రజలకు తోడుగా ఉండేలా, వారికి మద్దతుగా పోరాటం చేసే కార్యక్రమాలు చేస్తాం. మనకి వచ్చిన సంఖ్యాబలం కూడా చాలా తక్కువే. స్పీకర్ పదవి తీసుకునే వ్యక్తి సిగ్గులేకుండా మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జగన్ ఓడిపోయాడు.. ఇంకా చావలేదు అని ఒకరు అంటారు. మరొకరు చచ్చే వరకు జగన్‌ను కొట్టండని అంటారు. ఇలాంటి వ్యక్తి రేపు స్పీకర్ అవుతారట. మనం ఇలాంటి కౌరవ సామ్రాజ్యం లోకి వెళ్లబోతున్నాం. అసెంబ్లీలో మనం ఏదో చేస్తామనే నమ్మకం మాత్రం నాకు లేదు. మనం ప్రజలతో కలిసి పోరాటం చేసే కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతాయి. జగన్ పాలనలో కులం, మతం చూడలేదు.. ఏ పార్టీకి ఓటు వేశారో కూడా చూడలేదు. నేడు కేవలం వారి పార్టీకి ఓటు వేయలేదనే కారణంతో కొడుతున్నారు. వారి ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. అనేక గ్రామాలలో ఇదే విధంగా చేస్తున్నారంటే.. వారి పాపాలు పండే సమయం త్వరలోనే వస్తుంది’ అని జగన్ అన్నారు. ఇకపోతే వైసీపీ నేతల విస్తృత స్థాయి భేటీలో పార్టీ అధినేత జగన్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ దాడుల్లో గాయపడిన వారిని ఆయన పరామర్శించనున్నట్లు సమాచారం. అలానే.. వైసీపీ ఓటమి బాధతో చనిపోయినవారి కుటుంబాలనూ పరామర్శించి.. ధైర్యం చెప్పనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. డిసెంబర్ లేదా జనవరి నుంచి జగన్ ఓదార్పు ఉండే అవకాశం సమాచారం. అలాగే ఘోర పరాజయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న వైసీపీ భవిష్యత్ కార్యాచరణపై ఫోకస్ పెడుతోంది. ఇప్పటివరకు తన ఆఫీసుకు వచ్చిన నేతలతో ఓటమిపై విశ్లేషణ చేసిన జగన్.. తాజాగా ఇటీవలి ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యేలు, పోటీచేసిన అభ్యర్థులతో కీలక సమావేశం నిర్వహించారు. శుక్రవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉండటంతో.. ఆయా అంశాలపై చర్చించారు. అసెంబ్లీ సెషన్స్‌లో ఎలా వ్యవహరించాలి, ప్రజా సమస్యలపై ఎలా పోరాడాలనే దానిపై వైసీపీ నేతలకు జగన్ దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీకి హాజరయ్యే విషయంలో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పార్టీ నేతలకు కొన్ని సంకేతాలు ఇచ్చారు. అసెంబ్లీలో ఏమీ చేయలేమని ప్రజలతో కలిసి పోరాటాలు చేయడమే మంచిదన్న అభిప్రాయాన్ని పార్టీ కార్యవర్గ సమావేశంలో వ్యాఖ్యానించారు. పాపాలు పండే కొద్దీ ప్రజలతో కలిసి, ప్రజలతో నిలబడి చేసే కార్యక్రమాలు రాబోయే రోజుల్లో ఊపందుకుంటున్నాయి. శిశుపాలుడి పాపాలు పండినట్టుగా ఇప్పటికే చంద్రబాబు పాపాలు పండుతూనే ఉన్నాయన్నారు. ప్రజల మధ్యకి గౌరవంగా వెళ్లగలుగుతామని.. కాలం గడుస్తున్న కొద్దీ మన పట్ల అభిమానం వ్యక్తమవుతుందని చెప్పుకొచ్చారు. మళ్లీ మనం రికార్డు మెజార్టీలో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మోసపోతున్నవారికి మనం అండగా నిలవాలి. మనకార్యకర్తలకు మనం తోడుగా ఉండాలి. ఎప్పుడూ చూడని విధంగా కార్యకర్తలమీద, సానుభూతి పరులమీద దాడులు చేస్తున్నారు. కొన్ని చోట్ల అవమానాలు, ఆస్తుల నష్టాలు చేస్తున్నారు. వీళ్లందరికీ కూడా భరోసా ఇవ్వాలని పార్టీ నేతల్ని కోరారు. అసెంబ్లీలో వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా రాకపోవడంతో అసెంబ్లీకి వెళ్లే విషయంలో జగన్ ఆలోచిస్తున్నారు. గత అసెంబ్లీలో వైసీపీ సభ్యులు టీడీపీ సభ్యుల్ని తీవ్రంగా అవమానించిన ఘటనలు చోటు చేసుకున్నాయి. కొన్ని సార్లు దాడుల ఘటనలు కూడా జరిగాయి. పార్టీ అధినేత చంద్రబాబును అవమానించంతో ఇది కౌరవ సభ అని ఆరోపించి.. మళ్లీ సీఎంగానే సభలో అడుగుపెడతానని సవాల్ చేసి వెళ్లారు. ఇప్పుడు సీఎంగానే ఆయన సభలో అడుగుపెట్టనున్నారు. అయితే జగన్ కు ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా లేకుండా పోయింది. పదకొండు మంది మాత్రమే ఉన్న వైసీపీ ఎమ్మెల్యేలను పట్టించుకోరని జగన్ ను అవమానించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని భావిస్తున్నారు. అందుకే జగన్ అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజల్లోనే ఉండి పోరాడాలని అనుకుంటున్నారు. ఓ ఏడాది తర్వాత ప్రజల్లోకి వెళ్తే సరిపోతుందని అనుకుంటున్నారు. అందుకే అసెంబ్లీలో ఈ సారి వైసీపీ ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం ఉండే అవకాశం తక్కువగా ఉందని భావిస్తున్నారు. కాగా వైసీపీ విస్తృతస్థాయి సమావేశానికి పలువురు నేతలు హాజరు కాలేకపోయారు. బెంగళూరు-విజయవాడ విమానం రద్దుతో హాజరుకాలేకపోతున్నట్లు పలువురు నేతలు పార్టీ ఆఫీస్‌కు సమాచారం ఇచ్చారు. ఉషశ్రీచరణ్, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, వెంకటేగౌడ్, చెవిరెడ్డి భాస్కరెడ్డి, మోహిత్‌రెడ్డి, బుర్రా మధుసూదన్, విక్రమ్, హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన దీపిక, ఎంపీ అభ్యర్దిగా పోటీ చేసిన రెడ్డప్ప వంటి నేతలు మీటింగ్‌కు హాజరు కాలేకపోయారు.

# దివాలా నుంచి దిల్‌వాలా వరకూ..!

హైదరాబాద్,రాష్ట్రంలో ఎటుచూసినా చీకట్లే.. కంపెనీ తెరుద్దామంటే కరెంటు లేకపాయె.. మెషిన్ కట్క ఏద్దామంటే విద్యుత్తు ఉండకపాయె.. పరిశ్రమలను నడుపుదామంటే విద్యుత్తుకు కటకట ఉంటే.. అయ్యా.. బిల్లులు కడతాం.. కరెంటు ఇవ్వకుండా మొత్తుకున్నా.. కరెంటు ఇవ్వలేని ప్రభుత్వ అసమర్థమది. దీంతో ఉపాధిలేక రోడ్డునపడ్డ లక్షలాది మంది కార్మికులు.. పడకేసిన ఉత్పాదకత.. అడుగంటిన జీఎస్డీపీ.. తలసరి ఆదాయం అధఃపాతాళానికి.. మొత్తంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన దుస్థితి.. ఇది 2014కు ముందు సమైక్యపాలనలో తెలంగాణ దురవస్థ.తెలంగాణ ఎ 2014 తర్వాత..: ఏ రాష్ట్రమైనా ఆర్థికప్రగతి సాధించాలన్నా.. ప్రజల జీవనప్రమాణాలు మెరుగవ్వాలన్నా ఉపాధి అవకాశాలు కల్పించడమే మార్గమని కేసీఆర్ భావించారు. పరిశ్రమలు, కంపెనీలు నిరంతరం పనిచేస్తే.. కార్మికులకు చేతినిండా పని లభిస్తుంది. వారికి ఆదాయం పెరుగుతుంది. రాష్ట్ర జీఎస్డీపీ ఉరకలేస్తుంది. ఇదంతా కేసీఆర్‌కు తెలియంది కాదు. అందుకే, పరిశ్రమలకు అవసరమైన నిరంతరాయ కరెంటును అందించాలని ఆయన నిర్ణయించుకున్నారు. విద్యుత్తు కోతలు, పవర్‌హాలీడేలే ఉండొద్దని నిశ్చయించుకున్నారు.అలా.. మొక్కవోని దీక్షతో.. అధికారంలోకి వచ్చింది కేవలం 4 నెలల్లోనే గృహ, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్తును కేసీఆర్ ప్రభుత్వం సరఫరా చేసింది. వెరసి గడిచిన పదేండ్లలో వేల కోట్ల పెట్టుబడులు వెల్లువెత్తాయి. వేలాది కంపెనీలు క్యూకట్టాయి. దీంతో లక్షలాదిగా ఉద్యోగాల సృష్టి జరిగింది. దేశ విదేశాలకు చెందిన కంపెనీలు తెలంగాణను పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చుకున్నాయి. దీనితో ఉత్పాదకత పెరిగింది. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి. జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ రారాజుగా నిలిచింది.కరెంటు ఇవ్వండని గగ్గోలు పెట్టినా...: సమైక్య పాలనలో తెలంగాణలో పారిశ్రామికవేత్తల కరెంటు కష్టాలు అంతాఇంతాకాదు. ఉమ్మడి ఏపీలో ఎప్పుడూ కోతలే. వారంలో మూడు రోజులు మాత్రమే విద్యుత్తు సరఫరా ఉండేది. అది కూడా ఉదయం మూడు గంటలు, సాయంత్రం మూడు గంటలు మాత్రమే. నెలలో పరిశ్రమలు 10-15 రోజులు మాత్రమే నడిచేవి.బిల్లులు చెల్లిస్తాం.. విద్యుత్తు సరఫరా చేయని పారిశ్రామికవేత్తలు గగ్గోలుపెట్టినా.. తగిన విద్యుత్తును కూడా సరఫరా చేయలేని అసమర్థ ప్రభుత్వం ఏలింది. పరిశ్రమల మూసివేతతో పనిలేక, గ్రామాలకు పోలేక ఎంతోమంది కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. మరెంతో మంది వేరే ప్రాంతాలకు వలసబాట పట్టారు. కరెంటు కష్టాలతో దాదాపు 10 వేల పరిశ్రమలు మూతపడ్డాయి. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రోజూ ధర్నాలు, నిరసనలు హోరెత్తేవి.జిగేల్‌మన్న పరిశ్రమలు... :ప్రత్యేక రాష్ట్రసాధన అనంతరం 2014లో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం.. పరిశ్రమలకు అవసరమైన నిరంతరాయ నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసింది. ఎక్కడ కరెంటు ఉంటే అక్కడి నుంచి కొనుగోలు చేయడమే కాకుండా పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని కొత్త ప్రాజెక్టుల నిర్మాణాన్ని అప్పటి సీఎం కేసీఆర్ ప్రారంభించారు. విద్యుదుత్పత్తి ప్రాజెక్టులకు, విద్యుత్తు రంగానికి బడ్జెట్‌లో మెజారిటీ నిధులు కేటాయించారు. దీంతో కేవలం నాలుగు నెలల్లోనే పరిశ్రమలకు 24 గంటల నిరంతరాయ విద్యుత్తు సాకారమైంది.ఇది తెలిసి.. రాష్ట్రంలో కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆసక్తి కనబర్చారు. అలా గడిచిన పదేండ్లలో కొత్తగా 23 వేల పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. దీంతో కొత్తగా 22.5 లక్షల మందికి ఉపాధి లభించింది. ఉమ్మడి పాలనలో వారానికి మూడు రోజులు మాత్రమే నడిచిన పరిశ్రమలు.. కేసీఆర్ పాలనలో 24 గంటలపాటు మూడు షిప్టుల్లో పనిచేసేవి.తొమ్మిదిరేండ్లలో జీఎస్డీపీ మూడింతలు...: ఒక రాష్ట్ర ప్రగతికి జీఎస్డీపీనే ప్రామాణికం. తెలంగాణలో నిరంతరాయ కరెంటుతో పారిశ్రామిక ప్రగతి వల్ల రాష్ట్రంలో ఉత్పాదకత పెరిగింది. దేశ జనాభాలో 2.9 శాతం వాటా మాత్రమే తెలంగాణ.. దేశ జీడీపీలో 4.9 శాతం వాటాను కలిగి ఉంది. ఇదంతా కేసీఆర్ హయాంలో జరిగిన పురోగతే. 2013-14లో తెలంగాణ జీఎస్డీపీ రూ. 3.79 లక్షల కోట్లుగా ఉంటే.. 2023 నాటికి అది మూడు రెట్లు పెరిగి రూ.13.28 లక్షల కోట్లకు చేరింది. 2020-21లో ఒకవైపు



సంక్షోభం యావత్తు ప్రపంచాన్ని ఉక్కిరిబిక్కిరి చేసినా.. కేంద్రం చిల్విగవ్వకున్నా తెలంగాణ మాత్రం వెనుదిరిగి చూడలేదు. ఆ సమయంలో దేశ జీడీపీ -1.4 శాతం మేర పడిపోగా... తెలంగాణలో మాత్రం 1.2 వృద్ధిరేటు నమోదైంది.

తెలంగాణ జీఎస్డీపీ కింగ్

2014లో జీఎస్డీపీ - రూ.3.79 లక్షల కోట్లు
2023లో జీఎస్డీపీ - రూ.13.28 లక్షల కోట్లు
పెరుగుదల - 251 శాతం

మీకు తెలుసా?

ఒక్క ఏడాదిలో తెలంగాణ నమోదు చేస్తే జీఎస్డీపీతో మన పొరుగున ఉన్న భూటాన్‌ను 52 ఏండ్ల పాటు పోషించవచ్చు.

తలసరిలో మనమే టాప్: నిరంతరాయ కరెంటు సరఫరాతో పరిశ్రమలు క్యూ కడతాయి. కంపెనీలు వస్తే కార్మికులకు చేతినిండా పని ఉంటుంది. కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఇదే జరిగింది. నిరంతరాయ కరెంటు సరఫరాతో తెలంగాణకు పరిశ్రమలు తరలివచ్చాయి. దీంతో ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగి వారి ఆర్థిక పరిస్థితులు మెరుగయ్యాయి. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి చెందుతుందని చెప్పేందుకు తలసరి ఆదాయాన్నే గీటురాయిగా తీసుకొంటారు. అంతటి ప్రాధాన్యమున్న తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. 2013-14లో తెలంగాణ తలసరి ఆదాయం రూ. 93,151గా ఉంటే.. గత నవంబర్‌నాటికి ఇది రూ.3,12,398కి చేరింది. ఇక, దేశానికి రోల్‌మాడల్ అని బీజేపీ నేతలు గొప్పగా చెప్పుకొనే గుజరాత్ తలసరి ఆదాయ జాబితాలో టాప్-10లో కూడా లేదు. ప్రధాని నరేంద్రమోదీ నిర్వహిస్తున్న వారణాసి ఉన్న ఉత్తరప్రదేశ్ ఈ జాబితాలో అట్టడుగున ఉన్నది. దేశ సగటు తలసరి ఆదాయం రూ.1,72,000 కంటే తెలంగాణ పౌరుడి తలసరి ఆదాయం రూ. 1,40,398 ఎక్కువ.

తెలంగాణ తల’సిరి’

2014లో తలసరి ఆదాయం- రూ.93,151
2023లో తలసరి ఆదాయం - రూ.3,12,398
పెరుగుదల - 235 శాతం

మీకు తెలుసా?

మనకంటే వందేండ్ల ముందు రాష్ట్రంగా ఏర్పడి, మూడు రెట్లు ఎక్కువ జనాభా ఉన్న బీహార్ పౌరుడి తలసరి ఆదాయం రూ.54,383 మాత్రమే. అంటే బీహార్‌లోని ఆరుగురు సభ్యులు ఓ కుటుంబం ఆర్జించే సంపాదనను తెలంగాణలో ఒక్క వ్యక్తే సంపాదించగలడు.

2014కు ముందు.. పదేండ్లలో : 2014 తర్వాత.. పదేండ్లలో
తెలంగాణలో ఏర్పాటైన పరిశ్రమలు - 12 వేలు : ఏర్పాటైన పరిశ్రమలు - 23 వేలు
పరిశ్రమలకు రోజూవారీగా విద్యుత్ ఇచ్చిన - 5 గంటలు : పరిశ్రమలకు రోజూవారి కరెంట్ - 24 గంటలు
కరెంటు మూటలు లేక పరిశ్రమలు - 10 గంటలు - 0
పారిశ్రామిక రంగంలో ఎంతమందికి ఉపాధి - 6.64 లక్షలు : పారిశ్రామిక రంగంలో ఎంతమందికి ఉపాధి - 22.5 లక్షలు

# పాఠశాలల్లో యోగాకు ప్రణాళిక



న్యూఢిల్లీ, ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నాయి. ఆట పాటలు, యోగాసనాలతో పిల్లల్లో మానసిక ఆరోగ్యం నింపేందుకు రంగం సిద్ధం చేస్తున్నాయి. క్రీడాంశాల్లో యోగగాను జోడించి అనేక ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. ప్రతి ఏటా విద్యాశాఖ ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై పట్టు సాధించేందుకు అవసరమైన వృత్తి నైపుణ్యాలను అందిస్తోంది. ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి మారిన పాఠ్యాంశాల ఆధారంగా బోధన తీరు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటుంది. ఎన్నో ఏళ్లుగా వ్యాయామ ఉపాధ్యాయులకు ఎలాంటి శిక్షణ తరగతులు లేవు. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థుల ఆరోగ్యం, ఇతర అంశాలపై దృష్టిసారించలేక పోతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన విద్యాశాఖ ఇటీవల వ్యాయామ ఉపాధ్యాయులకు నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించింది. యోగా, ఆరోగ్యం, కరాటే, మానసిక అంశాలపై తర్ఫీదునిచ్చారు. విద్యార్థులకు ఆత్మస్థైర్యం పాఠాలు బోధించేలా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు కరవయ్యాయి. ప్రార్థన చేసేందుకు స్థలం కొరత పీడిస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఏడాదిలో స్వాతంత్య, గణతంత్య వేడుకల సమయంలో తప్ప క్రీడా పోటీల ఊసేలేదు. ఆసక్తి ఉన్నా విద్యార్థుల్లో ప్రతిభ కనుమరుగవుతోంది. అప్పుడప్పుడు మండల, జిల్లా స్థాయి పోటీలకు తప్ప రాష్ట్ర, దేశ స్థాయిలో గుర్తింపు కరవైంది. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలుగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రాధాన్యం లేక నిరాశకు గురవుతున్నారు. ఇన్నాళ్లుగా ఈ అంశాలకు దూరమైన పిల్లలకు సంపూర్ణత చేకూర్చేందుకు ప్రణాళికలు సిద్దం చేశారు. మానసిక వికాసం, శరీర దారుఢ్యంతోపాటు మెదడు చురుకుదనంతో ఉండేలా సమగ్ర నిరంతర మూల్యాంకనం విధానంలో భాగంగా వ్యాయామ విద్యను తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయించారు. యోగా, ఆత్మరక్షణ కోసం కరాటే, క్రీడలు, ఆర్యోగంతో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కస్తూర్భా, ఆదర్శ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న వ్యాయమ ఉపాధ్యాయులకు గతంలో నాలుగు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. యోగాసనాలు, కరాటే, ఆటలు, ఆర్యోగం తదితర విషయలపై బోధన ఎలా చేయాలనే అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల మేథస్సు ప్రశాంతత కోసం చర్యలు తీసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్తు ను చక్కదిద్దుకుంటారు. ఆటలతోపాటు వ్యక్తిగత ఆరోగ్య పాఠాలు బోధించాలని వివరించారు. క్రీడల్లో ఉత్తేజపూరితంగా తర్ఫీదు ఇచ్చేలా శిక్షణ ఇచ్చారు. ప్రతి రోజు వ్యాయామ, ఆరోగ్య విద్యను అమలు చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. ప్రతి రోజు ఓ పీరియడ్ కేటాయించాలని నిర్ణయించారు.. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రోజువారీగా నిర్ణయించిన ప్రణాళికను అమలు చేసేందుకు చర్యలు చేపట్టారు. క్రీడా మైదానాలను సిద్ధం చేయాలని, బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని నిర్ణయించారు. క్రీడలతో పాటు అ÷-లథెటిక్స్ పోటీలు నిర్వహించనున్నారు. వీటిపై ఇతర పాఠ్యాంశాల మాదిరిగానే సమ్మెటీవ్-1,2 పరీక్షలు నిర్వహిస్తారు. ప్రతిభావంతులైన వారిని ప్రోత్సహిస్తూ జాతీయస్థాయిలో పాల్గొనేలా సిద్ధం చేస్తారు. ఇతర దేశాల్లో బాల్య దశలోనే ఆరోగ్యం, మానసిక ఉల్లాసాన్ని అందిస్తున్నారు. మన దగ్గర ఆటలాడుకోవాలనే ఆసక్తి ఉన్నా ఆట స్థలం కరవే...ప్రతిభ ఉన్నా శిక్షకుడి సేవలు దూరమే...ఎలాంటి శిక్షణ లేకున్నా ఏకలవ్యులా పలు పోటీల్లో విద్యార్థులు సత్తాచాటుతున్నారు. సగానికిపైగా పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ...మరికొన్నిటికి పోస్టుల మంజూరు లేదు...విద్యార్థుల్లో మానసిక పరిపక్వత లోపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు ఆందోళన కల్గిస్తున్నాయి. క్రీడా మైదానాలు లేని చోట సమీపంలో అందుబాటు లో ఉన్న స్థలాలను ఎంపిక చేసుకుని తీసుకోవాలి. సగానికిపైగా ఖాళీలు ఉండటంతో వీటిని భర్తీ చేయాలి. క్రీడాకారుల ప్రయోజనం కోసం ఆట వస్తువులు, ఇతర వసతులు కోసం నిధులను కేటాయించాలి. విద్యాకమిటీ సభ్యులను భాగస్వాములను చేసి ప్రజా విరాళాలతో ముందుకుసాగేలా ప్రతిపాదనలు తయారు చేసుకోవాలి. ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ విద్య అమలు చేస్తున్నప్పటికీ ప్రాథమికస్థాయిలో లేకపోవడం అన్యాయమే. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను పకడ్బందీగా అమలు చేస్తుండగా ప్రైవేటు పాఠశాలల పరిస్థితి ఏంటనేది ప్రశ్నార్థకమే. పలు పాఠశాలలకు క్రీడా వసతులు లేవు. పాఠశాలల గుర్తింపునకు ముందు కనీస వసతులు ఉంటేనే అనుమతి పత్రం ఇవ్వాలి. నిబంధనలు పాటించకుండానే అనుమతులు ఇవ్వడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రార్థన చేసుకునేందుకూ స్థలం లేకపోవడం గమనార్హం. ప్రైవేటు పాఠశాలల్లో కూడా వ్యాయమ విద్య పక్కాగా అమలు చేస్తే క్రీడా వెలుగులు అందుతాయి.

# 1.56 లక్షల కోట్లు..

న్యూఢిల్లీ,గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో జాతీయ నగదీకరణ కార్యక్రమం (ఎన్ఎంపీ) కింద కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు రూ.1.56 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను అమ్మేసింది. నిజానికి రూ.1.80 లక్షల కోట్ల ఆస్తులను విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకోవడం గమనార్హం. బుధవారం వచ్చిన అధికారిక ప్రకటన ప్రకారం 2021-22 నుంచి 2024-25 వరకు మొత్తం నాలుగేండ్లలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని మౌలిక రంగ ఆస్తులను అమ్మి రూ.6 లక్షల కోట్ల నిధులను సమీకరించాలని బీజేపీ సర్కారు నిర్దేశించుకున్నది. ఈ క్రమంలోనే 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాల్లో దాదాపు 2.30 లక్షల కోట్ల ఆస్తులను అమ్మేసింది.

వచ్చే మార్చికల్లా..

2023-24తో కలిపితే మూడేండ్లలో రూ.4 లక్షల కోట్ల ఆస్తులను విక్రయించినట్టవగా, తొలి రెండేండ్లతో పోల్చితే తర్వాతి సంవత్సరంలోనే అత్యధికంగా అమ్మేయడం గమనించదగ్గ అంశం. ఇక లక్ష్యాన్ని చేరుకోవాలంటే వచ్చే మార్చి నాటికి ఇంకా రూ.2 లక్షల కోట్ల విలువైన ఆస్తులను అమ్మాల్సి ఉన్నది. దీంతో త్వరలోనే మరింత సర్కారీ సంపద.. ప్రైవేట్‌పరం కాబోతున్నది. ఇప్పటికే ఎన్‌హెచ్‌ఏఐ 33 ఆస్తులను కూడా గుర్తించింది. కాగా, రోడ్డు రవాణా-జాతీయ రహదారులు, బొగ్గు, విద్యుత్తు, గనులు, పెట్రోలియం-సహజ వాయువు, పట్టణాభివృద్ధి, షిప్పింగ్ తదితర మంత్రిత్వ శాఖల్లో ఆస్తుల అమ్మకాలకు సంబంధించి పెట్టుకున్న లక్ష్యంలో 70 శాతం పూర్తయినట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి.

వాటాల విక్రయం, డివిడెండ్లతో..

అందినకాడికి అమ్ముకుంటూపోతున్న మోదీ సర్కారు.. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (సీపీఎస్ఈ)ల్లో వాటాల విక్రయం ద్వారా, ఆయా కంపెనీలిచ్చే డివిడెండ్లతో కూడా ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నది. ఇప్పటికే చాలా సంస్థల్లో వాటాలను తగ్గించుకున్న కేంద్రం.. ఎయిర్ ఇండియా వంటి సంస్థలను అడ్డగోలుగా మొత్తం విక్రయించిన సంగతి విదితమే. ఇక ఒక్క రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచే గత పదేండ్ల హయాంలో దాదాపు రూ.9 లక్షల కోట్లను డివిడెండ్‌గా అందుకున్నది. గత ఆర్థిక సంవత్సరానికైతే రికార్డు స్థాయిలో ఆర్బీఐ రూ.2.11 లక్షల కోట్ల డివిడెండ్‌ను ప్రకటించినది తెలిసిందే. మిగతా ప్రభుత్వ సంస్థల నుంచీ పెద్ద ఎత్తునే డివిడెండ్ ఆదాయం వస్తున్నది. అయినప్పటికీ కొత్త ఆదాయ మార్గాలను అన్వేషించకుండా ప్రభుత్వ ఆస్తుల అమ్మకాలకే కేంద్రం ఆసక్తి చూపుతుండటం ఇప్పుడు సర్వత్రా విమర్శలపాలవుతున్నది.

# మంట పుట్టిస్తున్న ‘కొత్త బ్రాండ్లు’

హైదరాబాద్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహానికి కారణం ఏమిటి? మంత్రి చేసిన హెచ్చరికలు అధికారులకా? మరెవరినైనా టార్గెట్ చేశాయా? మంత్రికే తెలియకుండా ఎక్సైజ్ శాఖను ప్రభావితం చేసే శక్తి ఎవరికి ఉన్నది? కొత్త బ్రాండ్లను రాష్ట్రంలో ప్రవేశపెట్టడం వెనుక ఉన్న ‘రింగ్ మాస్టర్’ ఎవరు? ప్రస్తుతం రాష్ట్రంలోని రాజకీయ, వ్యాపార వర్గాల్లో తీవ్రంగా జరుగుతున్న చర్చ ఇది. రాష్ట్రంలో కొత్త మద్యం బ్రాండ్ల అనుమతి వ్యవహారం ప్రభుత్వంలో చిచ్చుపెట్టినట్టే కనిపిస్తున్నది. ఈ వ్యవహారం చిలికి చిలికి గాలివానలా తయారై ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో దుమారం రేపే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సౌమ్యుడిగా పేరున్న ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ విషయంలో తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అటో ఇటో తేల్చేయాలని పట్టుదలతో ఉన్నారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. ఒక శాఖకు చెందిన ఉన్నతాధికారులు మంత్రికి తెలియకుండా ఇంత పెద్ద నిర్ణయాలు తీసుకోవడం అసాధ్యమని అధికారవర్గాలు చెప్తున్నాయి. ఇదే సమయంలో మంత్రిని సైతం బైపాస్ చేసి విధానపరమైన నిర్ణయాలను ప్రభావితం చేసే శక్తి ఎవరికి ఉంటుందని ఆరా తీస్తున్నారు. ఈ తతంగం మొత్తాన్ని ప్రభుత్వంలోని అత్యంత కీలక వ్యక్తి సన్నిహితుడు నడిపినట్టు ఎక్సైజ్ శాఖ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఈ మొత్తం వ్యవహారంలో ఆ వ్యక్తే ‘రింగ్ మాస్టర్’గా మారి చక్రం తిప్పారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

హెచ్చరికలు ‘పైన’ వ్యక్తులకేనా?

మంత్రి జూపల్లి ఆగ్రహానికి, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటివరకు ఏ శాఖలోనూ ఏ మంత్రి చేయని విధంగా ఏకంగా ఐదు గంటలపాటు ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించడం, సమావేశంలో ఘాటు వ్యాఖ్యలు చేయడానికి బలమైన కారణం ఉన్నదని ప్రచారం జరుగుతున్నది. రాష్ట్రంలో కొత్త బ్రాండ్లకు అనుమతుల ప్రక్రియ జూపల్లికి తెలియకుండా జరిగిందని ఎక్సైజ్ శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకే ఆయన గత మే 21న ప్రెస్‌మీట్ పెట్టి కొత్త బ్రాండ్లకు అనుమతి ఇవ్వలేదని చెప్పడమే కాకుండా, మీడి యా సంస్థలపై కేసులు పెడతామని బెదిరించారని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. తీరా, కొత్త బ్రాండ్లకు అనుమతులు నిజమేనని తెలిసిన తర్వాత కంగుతిన్నారని, వారం రోజులకే తన వ్యాఖ్యలపై తానే వివరణ ఇచ్చుకోవాల్సిన ఇబ్బందికర పరిస్థితి ఎదురైందని చెప్తున్నారు. తనకే తెలియకుండా నిర్ణయాలు జరిగిపోవడాన్ని మంత్రి అవమానంగా భావించారని, రాష్ట్ర ప్రజలందరి ముందు తన పరువు పోయిందని తీవ్రంగా బాధపడ్డారని చెప్పుకుంటున్నారు. కొత్త బ్రాండ్లకు ఎవరు అనుమతులు ఇచ్చారో, ఎందుకు ఇచ్చారో నివేదిక తయారుచేయాలని ఆదేశించారని గుర్తుచేస్తున్నారు. ఈ హెచ్చరికలు అధికారులను ఉద్దేశించినవి కాదని, వారిని ప్రభావితం చేసిన ‘రింగ్ మాస్టర్’కే అని చర్చ నడుస్తున్నది.


మింగలేక.. కక్కలేక..

ఎక్సైజ్ ఉన్నతాధికారుల పరిస్థితి ‘మింగలేక.. కక్కలేక’ అన్నట్టుగా తయారైందని చర్చ జరుగుతున్నది. మంత్రినే బైపాస్ చేసి నిర్ణయాలు అమలు చేసే శక్తి ఉన్నవారి పేర్లను బయట పెట్టలేక, మంత్రికి సర్దిచెప్పలేక నానా అవస్థలు పడుతున్నారని ఎక్సైజ్‌శాఖ వర్గాల్లో చెప్పుకుంటున్నారు. మంత్రి ఆదేశం మేరకు ఎవరు, ఎలా అనుమతులు ఇచ్చారో ‘సాంకేతికంగా’ ని వేదిక సిద్ధం చేస్తున్నారని, అంతేతప్ప ఈ తతంగం వెనుక ఎవరున్నారనే అంశంపై ఎవరూ పెదవి విప్పడం లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో ఒకరిద్దరు ఉన్నతాధికారులపై వేటు వేసి కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తారనే ప్రచారం జరుగుతున్నది. ఈ వ్యవహారం ఇప్పుడు నాలుగు గోడల మధ్య లేదని, ప్రజల్లోకి వెళ్లిపోయి చర్చ జరుగుతున్నదని కాంగ్రెస్ పార్టీ లో ఆందోళన మొదలైనట్టు సమాచారం. ఒక వ్యక్తి చేసిన నిర్వాకం అటు ప్రభుత్వానికి, ఇటు పార్టీ మెడకు చుట్టుకుంటున్నదని, పార్టీకి నష్టం కలిగే ప్రమాదం ఉన్నదని సీనియర్ నేతలు ఆందోళన వ్యక్తంచేస్తున్నట్టు చెప్పుకుంటున్నారు. ప్రజలు నమ్మి అధికారం కట్టబెడితే, ప్రభుత్వంలో మంత్రి పదవులకు ఇచ్చే విలువ ఇదేనా? అంటూ మండిపడుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

క్రమంగా అలవాటు చేసేలా వ్యూహం?

కొత్త బ్రాండ్లకు అనుమతుల నిలుపుదల తాత్కాలికమేనని ఎక్సైజ్ శాఖలో చర్చ జరుగుతున్నది. కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇచ్చేముందు కావాలనే ప్రముఖ బ్రాండ్ల సరఫరా తగ్గించి కృత్రిమ కొరత సృష్టించారని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు కూడా ఇలాంటి పరిస్థితులే ఉన్నాయని అంటున్నారు. అందుకే పలుచోట్ల ప్రీమియర్ బీర్లు సరఫరా చే యాలంటూ ఏకంగా ధర్నాలు చేసే పరిస్థితి తలెత్తిందని ఉదహరిస్తున్నారు. ప్రజలకు క్రమంగా కొత్త బ్రాండ్లు అలవాటు చేసేందుకే ఇలా చేస్తున్నారని చర్చ జరుగుతున్నది.

# టీ-కాంగ్రెస్‌కు సామాజిక వర్గాల సంకటం!



హైదరాబాద్,తెలంగాణ అధికార పార్టీ కాంగ్రెస్‌కి ఇబ్బందులు పెరుగుతున్నాయి. పార్టీ గెలిచి.. అధికారంలో ఉందనే కానీ.. బలమైన మెజారిటీ లేదు. అంటే.. స్వల్ప మెజారిటీతో ముందుకు సాగుతోంది. ఈ పరిణామం ఇతర వర్గాలకు ఆయుధాలు ఇప్పించిందనే వాదన వినిపిస్తోంది. తమ డిమాండ్‌లు నెరవేరకపోతే.. ఆయా వర్గాలు బెదిరించే పరిస్థితి వచ్చింది. ఉదాహరణకు బీసీలు ఒకవైపు.. తమ డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. వాటిని నేరవేర్చాలని కూడా అంటున్నారు.ఇక, ఇప్పుడు మాదిగ సామాజికవర్గం కూడా.. మరింత దూకుడు పెరిగింది. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పద్ధతి మార్చుకోవాలంటూ.. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పీఎస్) జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ రేవంత్ సర్కారుకు గట్టి వార్నింగే ఇచ్చారు. "పద్ధతి మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఉండదు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉండరు" అని మంద.. గట్టి వార్నింగే ఇవ్వడడం గ'మ'నార్హం. అంటే.. అటు బీసీలు.. ఇటు ఎస్సీలు కూడా రేవంత్‌పై ఆగ్రహంతో ఉన్నారు.దీనికి కారణం.. ఏంటి? అనే విషయాలను గమనిస్తే.. ఆయా వర్గాలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం వెనుకడుగు వేయడమే. వీటిని ఎప్పుడు అమలు చేస్తారన్న విషయాన్నీ వెల్లడించడం లేదు. దీంతో ఆయా వర్గాల్లో ఆగ్రహం కట్టలు తెగుతోంది. ఈ నేపథ్యంలోనే మందవంటి వారు తీవ్ర వ్యాఖ్య చేస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లోనూ మాదిగలకు సీటు ఇవ్వకుండా.. మోసం చేశారని.. తాము తలుకుంటే.. పార్టీ ని అధికారంలో నుంచి దించడం ఖాయమని ఆయన నిరూపించారు."కాంగ్రెస్ పార్టీ పద్ధతి మార్చుకోవాలి. లేదంటే పార్టీ ఉండదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప టికీ.. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ మెజార్టీ సీట్లు ఎందుకు గెలవలేదు!" అని మంద ప్రశ్నించడం గమనా ర్హం. ఇక్కడ చిత్రం ఏంటంటే.. మరికొన్ని రోజుల్లోనే.. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయి ఈ నేపథ్యంలో ఇలా సామాజిక వర్గాల నుంచి సెగ పెరుగుతుండడం సంకల్పణగా మారింది.

# స్పీకర్ పదవికి పోటీ తప్పదా?

న్యూఢిల్లీ,లోక్‌సభ స్పీకర్ ఎన్నిక కోసం వచ్చేవారం విపక్షాలు ఒత్తిడి చేస్తే ఎన్నికల నిర్వహణకు ప్రిసైడింగ్ అధికారిని ఏకాభిప్రాయం ద్వారా ఎంపిక చేయడం దేశ స్వాతంత్ర్య చరిత్రలో మొట్టమొదటి సంఘటన అవుతుంది. స్వాతంత్ర్యం రాకముందు పార్లమెంట్‌కు స్పీకర్ పదవి కోసం మొట్టమొదటిసారి 1925 ఆగస్టు 24న ఎన్నికలు జరిగాయి. స్వరాజ్య పార్టీ నియామక అభ్యర్థి విఠల్‌భాయ్ జె పాటిల్, ప్రత్యర్థి టి. రంగాచారియర్‌పై విజయం సాధించారు. అధికార సభ్యునిగా పటేల్ స్పీకర్ పదవికి కేవలం రెండు ఓట్ల తేడాతో విజయం సాధించగలిగారు. పటేల్‌కు 58 ఓట్లు రాగా, రంగాచారియర్‌కు 56 ఓట్లు వచ్చాయి. స్వాతంత్ర్యం రాక ముందు 19251946 మధ్య ఆరుసార్లు స్పీకర్ పదవికి ఎన్నికలు అవసరమయ్యాయి. చిట్టచివరిగా 1946లో ఎన్నికైన కాంగ్రెస్ నేత జివి మౌలాంకర్, ఆ తర్వాత తాత్కాలిక పార్లమెంట్‌కు కూడా స్పీకర్‌గా కొన్నాళ్లు కొనసాగారు.అప్పటి నుంచి ఏకాభిప్రాయం తోనే స్పీకర్ ఎన్నిక పూర్తవుతూ వస్తోంది. ఎం.ఎ. అయ్యంగార్, జి.ఎస్. థిల్లాన్, బలరాం జక్కర్, జిఎంసి బాలయోగి వరుసగా రెండు విడతలు ఈ పదవికి ఎన్నికయ్యారు. కానీ ఈసారి స్పీకర్ పదవిపై వివిధ వర్గాల నుంచి డిమాండ్లు పెరిగాయి. విపక్ష 'ఇండియా'నే కాకుండా ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీల నుంచి కూటమి కూడా ఒత్తిడిలో ఉంది. అయితే డిప్యూటీ స్పీకర్ పదవిని విపక్షనేతకు కేంద్రం అంగీకరించకపోతే తాము పోటీకి దిగుతామని విపక్షకూటమి నేత ఒకరు ప్రకటించారు. 18వ లోక్‌సభ సమావేశాలు జూన్ 24న ప్రారంభమవుతాయి. లోక్‌సభ కొత్త సభ్యులు ప్రమాణం చేశాక స్పీకర్‌ను ఎన్నుకుంటారు. ఈ నేపథ్యంలో స్పీకర్ పదవి కోసం ఒత్తిడి తీసుకురావాలని ఎన్‌డిఎ భాగస్వామి అయిన తెలుగుదేశం పార్టీకి విపక్షం తెలియజేస్తోంది. అలా చేయకుంటే క్రమంగా తెలుగు దేశం బలహీన పడుతుందని హెచ్చరిస్తోంది.అయితే లోక్‌సభ స్పీకర్‌గా బిజెపి అభ్యర్థికి జెడి(యు) మద్దతు. ఈ పదవికి ఏకాభిప్రాయం అవసరమని తెలుగుదేశం భావిస్తోంది. గత చరిత్రలో స్పీకర్ లోక్‌సభ పదవికి 1925 నుండి 1946 మధ్య ఆరుసార్లు పోటీ తప్పలేదు. 1925 24న అప్పటి సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికలు ఆగస్టులో జరిగాయి. తర్వాత అదే పార్లమెంట్‌గా మారింది. ఆ ఎన్నికల్లో టి. రంగాచారియార్‌పై స్వరాజ్య పార్టీ అభ్యర్థి విఠల్‌భాయ్ జె. పటేల్ స్పీకర్‌గా నెగ్గారు. కేవలం రెండు ఓట్ల (5856) తేడాతో విజయం సాధించారు. స్పీకర్‌గా మొదటిసారి పదవీకాలం విజయవంతంగా పూర్తి చేసిన తరువాత పటేల్ రెండోసారి 1927 జనవరి 20న పటేల్ మళ్లీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాత్మాగాంధీ శాసనోల్లంఘన ఉద్యమానికి పిలుపు ఇవ్వడంతో పటేల్ 1930 ఏప్రిల్ 28న స్పీకర్ పదవిని పరిత్యజించారు. 1930 జులై 9న సర్ మొహమ్మద్ యాకుబ్ స్పీకర్ పదవిలో మూడో పార్లమెంట్



సమావేశాలు పూర్తిగా కొనసాగాయి.నాల్గవ పార్లమెంట్ సమావేశాల్లో స్పీకర్‌గా సర్ ఇబ్రహీం రహింతుల్లా (76 ఓట్లు) హరిసింగ్ గౌర్ (36 ఓట్లు) పై విజయం సాధించారు. అయితే అనారోగ్య కారణాలపై రహింతుల్లా 1933 మార్చి 7న స్పీకర్ పదవికి రాజీనామా చేశారు.తరువాత షణ్ముఖం చెట్టి 1933 మార్చి 14న స్పీకర్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఐదవ లోక్‌సభకు సర్ అబ్దుల్ రహీం స్పీకర్‌గా 1935 జనవరి 24న ఎన్నికయ్యారు.రహీం పదేళ్లకు పైగా స్పీకర్ పదవిలో రాణించారు. ప్రస్తుత రాజ్యాంగం మార్పుల గురించి ఆలోచించడం, రెండో ప్రపంచ యుద్ధం కారణంగా పార్లమెంట్‌ను పదేళ్ల పాటు పొడిగించడమైంది. సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్ పదవికి ఆఖరిపోటీ 1946 జనవరి 24న జరిగింది.అప్పుడు కాంగ్రెస్ నాయకుడు జివి మౌలాంకర్ ప్రత్యర్థి కౌవస్జీ జహంగీర్‌పై స్పీకర్‌గా విజయం సాధించారు.1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత మొదటి సార్వత్రిక ఎన్నికలు 1952 ఏప్రిల్ 17 వరకు తాత్కాలిక పార్లమెంట్ స్పీకర్‌గా మౌలాంకర్ కొనసాగారు. లోక్‌సభకు మొదటి డిప్యూటీ స్పీకర్ అయిన అయ్యంగార్, 1956లో మౌలాంకర్ మృతి తరువాత స్పీకర్‌గా ఎంపికయ్యారు. 1957లో సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత రెండో లోక్‌సభకు స్పీకర్‌గా ఎన్నికయ్యారు. 1969లో అప్పటి స్పీకర్ ఎన్. సంజీవరెడ్డి రాజీనామా చేయడంతో నాలుగో లోక్‌సభకు, అలాగే 1971లో ఐదో లోక్‌సభకు కూడా థిల్లాన్ స్పీకర్‌గా ఎన్నికయ్యారు.ఎమర్జెన్సీని బహిష్కరించిన 1975 డిసెంబర్ 1 దాకా స్పీకర్‌గా ఉన్నారు. ఏడు, ఎనిమిది లోక్‌సభలకు బలరాం జక్కర్ స్పీకర్‌గా కేవలం ప్రిసైడింగ్ అధికారిగానే పని చేశారు. 12 లోక్‌సభ స్పీకర్‌గా జిఎంసి బాలయోగి 19 నెలలు పని చేశారు. 13వ లోక్‌సభకు కూడా ఆయన 1999 అక్టోబర్ 22న నియామకమయ్యారు. 2002 మార్చి 3 న హెలికాప్టర్ ప్రమాదం జరిగింది స్పీకర్‌గా కొనసాగింది.

# ఎన్టీఏను రద్దు చేయాలి...



న్యూఢిల్లీ :నీట్-యూజీ, యూజీసీ నెట్ పరీక్షల్లో అక్రమాలు జరిగిన నేపథ్యంలో బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. అవకతవకలపై దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు రోడ్డెక్కాయి. ఢిల్లీ సహా వివిధ రాష్ట్రాల్లో ఆందోళన చేసిన విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం ప్రదర్శించారు. గురువారం నాడిక్కడ జేఎన్‌యూఎస్ యూతో పాటు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, డీఎస్ఎఫ్, టటవైఎస్, ఎన్ఎస్ యూఐ విద్యార్థి సంఘాలు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ (శాస్త్రి భవన్) కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగాయి. ఢిల్లీ పోలీసులు విద్యార్థులపై దాడికి దిగారు. విద్యార్థినులనూ మగ పోలీసులు కొట్టారు. అనంతరం విద్యార్థులను అరెస్టు చేసి ఢిల్లీలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. పోలీసుల దౌర్జన్యాన్ని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. యూజీసీ నెట్, నీట్, సెంట్రల్ యూనివర్సిటీస్ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూసెట్) నిర్వహణలో పేపర్ లీక్‌లు, స్కామ్‌లతో సహా ఎన్టీఏ చుట్టూ ఉన్న వివాదాల నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు అర్హత లేని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూక్ బిశ్వాస్ డిమాండ్ చేశారు. పరీక్షల మాల్ ప్రాక్టీస్‌కు కారణమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ నివాసం ఎదుట ఆందోళన చేస్తున్న యూత్ కాంగ్రెస్ కార్యకర్తలను బలవంతంగా అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నో సర్వకళాశాల ఎదుట నిరసన తెలిపిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తలపై పోలీసులు దారుణంగా దాడి చేశారు. యూపీతో పాటు బీహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, కేరళ, త్రిపుర తదితర రాష్ట్రాల్లోనూ విద్యార్థులు ఆందోళనకు దిగారు.

విద్యా ప్రమాణాలను కాపాడుకోవాలి- సీతారాం ఏచూరి

మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దేశ భవిష్యత్తును నాశనం చేయ కుండా, విద్యా ప్రమాణాలను కాపాడుకోవడానికి విద్యార్థులు చేసే పోరాటాలకు సంఘీభావం తెలుపుతున్నట్లు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రకటించారు. ఎన్టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, ఇటీవలి నీట్, నెట్ పరీక్షలకు హాజరైన విద్యార్థులకు కేంద్రం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఇటీవల అనుసరించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే ఉన్న అడ్మిషన్ విధానాలను కేంద్రీకృత ప్రవేశ పరీక్షలతో భర్తీ చేసే ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని అన్నారు. తద్వారా దేశంలో ప్రవేశ పరీక్షల మాఫియాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.

## జోరుగా మంచినీటి వ్యాపారం

సిరిసిల్ల, నీటిశుద్ధి కేంద్రాల ఏర్పాటులో నిర్వాహకులు నిబంధనలు పాటించడం లేదు. ఇళ్ల సమీపంలోనే గొట్టపుబావులను తవ్విస్తూ అనుమతులు లేకుండానే కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే వందలాది నీటిశుద్ధికేంద్రాలు ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వ్యక్తి పర్యవేక్షణలో వివిధ రసాయనాలను కలిపి నీటిని శుద్ధి చేయాల్సి ఉండగా అవేమీ పట్టించుకోవడం లేదు. ఫలితంగా నీటిలో ఉండే ఖనిజలవణాలు, పోషకాలు పూర్తిగా తొలగిపోతున్నాయి. ఇలాంటి నీరు తాగడంతో కొద్ది రోజులకే ఎముకలు, కీళ్ళ సంబంధిత వ్యాధులు సోకుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల జిల్లాలో తాగునీటికి తీవ్ర ఎద్దడి నెలకొనడంతో కరవులోనూ కొందరు వ్యాపారులు శుద్ధజలం పేరిట సొమ్ముచేసుకున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా నీటిదందా కొనసాగుతోంది.

# బొగ్గు గనుల ప్రైవేటీకరణకు కుట్ర

గోదావరిఖని,దేశంలోని బొగ్గు గనులతోపాటు ఇతర వస్తువులను వేలం ద్వారా అమ్మి సొమ్ము చేసుకునేందుకు బీజేపీ ప్రభుత్వం సిద్ధమైంది. అందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వత్తాసు పలుకుతున్నట్టు తెలుస్తున్నది. శుక్రవారం హైదరాబాద్ వేదికగా దేశంలోని 60 బొగ్గు గనుల వేలానికి సిద్ధం కాగా, ఈ బొగ్గు గనుల ప్రైవేటీకరణ వేలం పాటకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు తెలుస్తున్నది.ఈ వేలంలో రాష్ట్రంలోని మందమర్రి ఏరియాకు చెందిన ఓపెన్ శ్రావణపల్లి, కాస్ట్ బ్లాక్ కూడా ఉంది. ఈ ప్రక్రియలో సింగరేణి పాల్గొనేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెస్తున్నదనే విమర్శలు వస్తున్నాయి. 119 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్న శ్రావణపల్లి బ్లాక్‌లో తక్కువ నష్టాలు వచ్చే అవకాశం ఉందని సింగరేణి ఆలోచిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రైవేట్ చేతుల్లోకి వెళ్తే కష్టాలే

రాష్ట్రంలోని బొగ్గు నిల్వలను ఇప్పటివరకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వెలికితీస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వాటా కలిగి ఉన్న సింగరేణిలో భూగర్భ గనులు నష్టాల్లో ఉన్నా.. గృహాలలో వస్తున్న లాభాలను సమం చేస్తూ సంస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. ప్రైవేట్ రంగం గనులు నిర్వహించే లాభాపేక్షతో కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతుందని తెలుస్తుంది. సింగరేణి సంస్థపైనా దీని ప్రభావం పడుతుందని, ఈ ప్రయోజనం ఉద్యోగావకాశాలు, ఇతర సౌకర్యాలు కత్తిరించే ప్రయత్నాలు జరుగుతాయని తెలియజేస్తోంది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాలు, ఇతర నోటిఫికేషన్ల ద్వారా 20వేల మంది ఉద్యోగాల్లో చేరారు. వీరంతా 20 నుంచి 30 ఏండ్ల వరకు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారు. బొగ్గు బ్లాకులు ప్రైవేట్‌కి వెళ్తే వీరి భవిష్యత్తు అగమ్య గోచరంగా మారే ప్రమాదముందని, భవిష్యత్తులో కారుణ్య నియామకాలకు బ్రేక్ పడే ముప్పు ఉందని ఆందోళన



వ్యక్తం చేస్తున్నారు.

వేలాన్ని అడ్డుకుంటాం

బీఆర్ఎస్ హయాంలో పదేండ్లు ఏ నిల్వలను కూడా వేలం వేయకుండా కాపాడాం. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని వేలంలో పాల్గొనాలని ఒత్తిడి తెస్తోంది. సింగరేణి యాజమాన్యం కూడా వంతపాడుతున్నది. సింగరేణి లో ప్రైవేటీకరణను అనుమతించబోం.

- మిర్యాల రాజిరెడ్డి, టీబీజీకేఎస్ అధ్యక్షుడు

ఐక్య పోరాటాలు చేస్తాం

సింగరేణి బొగ్గు బ్లాక్‌లను వేలం వేసే ప్రక్రియను ఆపకుంటే ఐక్య పోరాటాలు చేస్తాం. వేలం పాట జరిగినా రద్దు చేసే వరకు పోరాడతాం. జాతీయ కార్మిక సంఘం అయిన హెచ్ఎంఎస్‌తోపాటు మాతో కలిసి రావడానికి, పోరాటం చేయడానికి ఇఫ్టూ, ఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూ ముందుకొచ్చాయి.

- రియాజ్ అహ్మద్, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి

# లోక్‌సభలో ప్రతిపక్ష నేత ఎవరనేది కాంగ్రెస్ నిర్ణయం



న్యూఢిల్లీ,లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఎవరు ఉంటారనేది కాంగ్రెస్ నిర్ణయిస్తుందని ఎన్సీపీ నేత శరద్ పవార్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమిలో అత్యధిక సీట్లు గెలుచుకున్న పార్టీకి చెందిన నేతకు లోక్ సభలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలని గతంలోనే ఒప్పందం కుదిరిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి 99 సీట్లు వచ్చాయని.. ఈ నేపథ్యంలోనే ఎవరు ప్రతిపక్షహోదాలో ఉంటారనే దానిపై ఆ పార్టీనే నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. ఆ తర్వాత అందుకు కూటమి సభ్యుల ఆమోదం కూడా అవసరమని తెలిపారు.జూన్ 24 నుంచి లోక్‌సభ సమావేశాలు ప్రారంభమవుతాయని చెప్పారు. లోక్ సభ సమావేశాలకు ముందు ఇండియా కూటమి సమావేశాన్ని నిర్వహించి లోక్‌సభ ప్రతిపక్ష నేతను ఎన్నుకుంటుందని తెలిపారు. లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షాలకు కేటాయించే అవకాశం లేదని తెలిపారు. ఈ సందర్భంగా శరద్ పవార్ బీజేపీపై కూడా విమర్శలు గుప్పించారు. దేశ వ్యాప్తంగా ప్రధాని మోదీపై ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. మోడీ హామీలపై ప్రజలు అవిశ్వాసంతో ఉన్నారని తెలిపారు. మహారాష్ట్రలో అక్టోబర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో 288 సీట్లకు గానూ కనీసం 155 స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 48 స్థానాలకు గానూ ఎంవీఏ మిత్ర పక్షాలు 31 సీట్లు గెలుచుకున్నాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో 155 పైగా సీట్లను గెలుస్తామని తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమీవేశాల తర్వాత రాష్ట్ర వ్యాప్త పర్యటన ప్రారంభించేందుకు సిద్దం అవుతున్నట్లు తెలిపారు.

# బీహార్ కోట జిఓ కొట్టివేత...

న్యూఢిల్లీ,బీహార్‌లో నితీష్ కుమార్ ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దళితులు, వెనుకబడిన తరగుతుల, గిరిజనులకు రిజర్వేషన్ కోటాను 50 శాతం నుంచి 65 శాతం పెంచాలని గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పాట్నా హైకోర్టు గురువారం కొట్టివేసింది. రిజర్వేషన్ కోటాను పెంచుతూ 2023 నవంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై చీఫ్ జస్టిస్ కె వినోద్ చంద్రన్ అనుమతిని పాట్నా హైకోర్టు డివిజన్ బెంకు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. బీహార్‌లో కులాలపై సమగ్ర సర్వే జరిపిన రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, ఇబిసిల జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కోటాను 50 నుంచి 65 శాతం పెంచుతూ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థలలో ఈ అణగారిన వర్గాలకు రిజర్వేషన్ కోటాను 50 నుంచి 65 పెంచుతూ గత ఏడాది నవంబర్ 21న ఒక గెజిట్ నోటిఫికేషన్‌ను నితీష్ కుమార్ ప్రభుత్వం జారీ చేసింది.రాజ్యంగం 14, 16, 20 అధికరణలను రాష్ట్ర ప్రభుత్వం తన గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఉల్లంఘించిందని, తాము చేసిన వాదనలపై విచారణ జరిపిన హైకోర్టు డివిజన్ మార్చిలో తన తీర్పును రిజర్వ్ చేసిందని, ఈ రోజు తమపై పిటిషన్‌పై తీర్పు వెలువరించిందని పిటిషనర్ల తరపు న్యాయవాదులలో ఒకరైన రితికా రాణి అన్నారు. కుల గణన ఆధారంగా తాము రిజర్వేషన్ కోటాను పెంచినట్లు రాష్ట్ర ప్రభుత్వం వాదించిందని, అయితే ఇంద్రా సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులతోపాటు ఇటీవల మరాఠాల రిజర్వేషన్లకు సంబంధించిన కేసులో 50 శాతం గరిష్ఠ పరిమితికి మించి ఏ రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్లను వీల్లేదని సుప్రీంకోర్టు ఇటీవల పేర్కొన్న వాటిని ఉటంకించామని మరో పిటిషనర్ తరపు న్యాయవాది నిర్భయ ప్రశాంత్ తెలిపారు. జనాభా సేకరణలో భాగమైన ఎస్సి, ఎస్‌టిల జనాభా మినహాయించి మిగిలిన సామాజిక వర్గాల లెక్కలను సేకరించడంపై కేంద్రం నిస్సహాయతను వ్యక్తం చేసిన దరిమిలా బీహార్‌లో కులగణన నిర్వహించిన నితీష్ కుమార్ ప్రభుత్వం ఆ లెక్కల వివరాలను గత ఏడాది అక్టోబర్ 2న విడుదల చేసింది.ఈ సర్వే ప్రకారం రాష్ట్ర మొత్తం జనాభాలో ఓబిసిలు అత్యధికంగా 63 శాతం ఉండగా ఎస్‌సి, ఎస్‌టిలను మొత్తం లెక్కగడితే 21 శాతం మించి ఉన్నారు. కాగా..కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా బలహీన వర్గాలకు(ఇడబ్ల్యూస్) 10 శాతం కోటాను ప్రవేశపెట్టిన రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఇదివరకే అతిక్రమించిందని బీహార్ ప్రభుత్వం అభిప్రాయం వ్యక్తం చేసింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎస్‌సిలు, ఎస్టీలు, ఓబిసిలు, ఇబిసిల రిజర్వేషన్ కోటాను 50 శాతం నుంచి 65 శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం తన రిజర్వేషన్ చట్టాలను సవరించింది. ఇడబ్లుఎస్ కోటా 10 శాతాన్ని కూడా కలుపుకుంటే రాష్ట్రంలోని మొత్తం జనాభాలో 75 శాతం మందికి రిజర్వేషన్ కోట వర్తిస్తోంది. తాము సవరించిన రిజర్వేషన్ చట్టాలను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో పొందుపరచాలని కూడా కేంద్ర బీహార్ ప్రభుత్వం కోరింది. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో ఉండే కేంద్ర రాష్ట్ర చట్టాలను కోర్టులలో సవాలు చేసే అవకాశం ఉండదు. రిజర్వేషన్ కోటపై 50 శాతం గరిష్ఠ పరిమితి విధిస్తూ సుప్రీంకోర్టు 1992లో ఉత్తర్వులు




జారీచేసింది.కాగా..హార్‌హార్‌లో నితీష్ కుమార్ సారథ్యంలోని జెడియుతో అధికారాన్ని పంచుకున్న సమయంలో వచ్చిన ఈ కోటా చట్టాల సవరణను స్ఫూర్తిగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా బిసి కులగణన నిర్వహించామని తన లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేసింది. అయితే ప్రస్తుతం బీహార్‌లో నితీష్ కుమార్‌తో కలసి అధికారాన్ని పంచుకుంటున్న బిజెపి కూడా రిజర్వేషన్ కోటాల సవరణ విషయంలో తమ పాత్ర కూడా ఉందని వాదిస్తోంది. 2022లో అధికార కూటమిలో తాము భాగస్వామిగా ఉన్న కాలంలోనే కుల గణనకు ఆదేశాలు జారీ అయినట్లు చెబుతోంది.

# సంక్షోభంలో వ్యవసాయ రంగం

ఏలూరు,దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందని కౌలు రైతు సంఘ నేతలు అన్నారు. బడా కంపెనీలకు లాభం చేకూర్చేందుకు వ్యవసాయ భూములు లాక్కుని రైతులను నట్టేట ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 కౌలు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు, సామాజిక భద్రత పథకాలు అమలు చేయాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని రక్షించుకునేందుకు రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఉపాధి హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో భూతాపం పెరిగిపోయి వాతావరణ సమతుల్యం దెబ్బతిన్నదన్నారు. వ్యవసాయరంగంపై అధ్యయనం చేసేందుకు 52 కమిషన్లు వేశారని, ఒక్క కమిటీ సిఫారసు కూడా అమలు చేయలేదని తెలిపారు. ఆర్థిక సంస్కరణల కారణంగా దేశంలో వ్యవసాయ రంగం కుదేలైందన్నారు. స్వదేశంలో ఉత్పత్తి అవుతున్న వస్తువులను కూడా దిగుమతి చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దీంతో దేశంలోనూ, రాష్ట్రంలోనూ కుటీర పరిశ్రమలు దెబ్బతిన్నాయని వివరించారు. చంద్రబాబు హయాంలో నీటి తీరువా వసూలు చేసే పద్ధతి ప్రవేశపెట్టారని అన్నారు. తెలిపారు. విద్యుత్ ఛార్జీలు వసూలు చేయడం, మార్కెట్ నియంత్రణ లేకపోవడం వంటివి ఆయన హయాంలోనే చోటు చేసుకున్నాయన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com